


## వైభవంగా దుర్గ లక్ష్మీనారాయణ హోమం





**బుచ్చి ఆగస్టు 20 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలో అత్యంత పురణా చరిత్రకలిగిన శ్రీగంగా అన్నపూర్ణసమేత కాశీ విశ్వేశ్వరస్వామి సన్నిధిలో ( శివాయంలో) ఆదివారం దుర్గ,లక్ష్మీనారాయణ హోమం,మహానివేదన, మంగళహారతి, తీర్ధ ప్రసాద వితరణ చేశారు. ఉదయగం 6 గంటల నుండే పూజా కార్యక్రమాలు ప్రారం బించారు. విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం,పంచగవ్యప్రాసన, కైలాస మండపారాధన, త్రిశూలపూజ, నవగ్రహ మండపారాదన, శాంతికుంభవాహన క్షీరాధివాసం,పంచగవ్యాభిషేకం, విశేష ద్రవ్య స్నప న,మృతికస్నపన,ఆవణహోమం, పద్రుహోమం,దిశాహోమం, శాంతి హోమం, వృషభహోమం, మూర్తి హోమం, ధాన్యాధివాసం, అష్టబంధన సమర్పణ, ఆదివాస హోమం, మహానివేదన, మంగళహారతి తీర్ధ ప్రసాద వితరణ నిర్వహించారు.సాయింత్రం విఘ్నేశ్వరపూజ, పుణ్యావచన,పంచగవ్యప్రోక్షణ, యాగశాల అర్చన, శివపరివార దేవతాహోమం, సౌరపూజ, యాగశాలర్చన, ప్రధాన కుంభస్ధాపన, కుంభకళాన్యాసం, పుష్పశయ్యాధివాసం, చతుర్వేదపారాయణ, పురాణ పఠనం, అంగహోమం,ప్రత్యంగహోమం, కళాహోమం, శివఅష్టాత్రింశతి కళాహోమం, చతుర్నవతిహోమం, చదుషష్టి హోమం, రుద్రహోమం, శాలాంగహోమం, దుర్గ,లక్ష్మీనారాయ ణ హోమం, మహానివేదన, మంగళహారతి, తీర్ధ ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమాలను ఆలయ ఇఒఎస్.నవీన్‌కుమార్, అతి_పల్లి కృష్ణమోహన్‌రెడ్డి పర్యవేక్షించారు. అర్చకస్వాములు,అర్చకవైభవ ప్రపూర్ణ గుడ్లూరు ఫణికుమార్ శర్మ, గుడ్లూరు సురేష్‌బాబుశర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. యాజ్ఞీకులుగా శైవాగమ వైభవరత్న ద్విశాతాధిక ప్రతిష్టాచారు యలు నూతలపాటి సుబ్బయ్య శాస్త్రి వ్యవహారించారు.పెద్దఎత్తున భక్తులు పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు.

## జడ్పీ ఛైర్మెన్‌ను కలిసి కొండా సోదరులు



**వింజమూరు, ఆగస్ట్ 20 ప్రభాతవార్త:** జిల్లా పరిషత్ ఛైర్మెన్ ఆనం అరుణమ్మ ఆదివారం మలిరెడ్డి విజయంకుమార్ రెడ్డి ప్రమాణస్వీకారోత్సవానికి హాజరైన సందర్భంగా ఆర్యవైశ్య ప్రముఖులు కెజివిఆర్‌ఎస్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ కొండా వెంకటప్రసాద్, కొండా శ్రీనివాసులు కలిశారు. ఈకార్యక్రమంలో ఎంపిపి ఇనగనూరి మోహన్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఆనం గిరమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## హనుమంత వాహన సేవపై
# వెంకయ్య భక్తులకు దర్శనం



**వెంకటాచలం ఆగస్టు 20 ప్రభాతవార్త** ఆరాధన ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు ఉదయం హనుమంత వాహనపై వెంకయ్య స్వామి ఉంచి పూలతో బంగారు ఆభరణాలతో అలకరించి హనుమంత వాహనపై అశీనులను చేసి వేద మంత్రాశారణ్య మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామంలో స్వామి ఉత్సవము వైభవంగా నిర్వహిం చారు.వెంకయ్య స్వామి తిలకించేందుకు భక్తులు అదిక సంఖ్యలో గోలగ మూడికి చేరుకోని వెంకయ్య స్వామిని దర్శించుకున్నారు.ఉత్సవము ముందు కోళాటాలు,మహిళలు బజనలు చేస్తు ఓ నారాయణ,ఆది నారయణ అంటు బక్తులు ముందుకు సాగారు.మజ్జిగ,అన్నదాన కార్యక్రములు ఏర్పాటు చేశారు.ఉబయకర్తలుగా సూదలగుంట నాగార్జున రావు,ప్రేమలత వ్యహరించారు.రాత్రి 9 గంటలకు హంస వాహన సేవను అత్యంత వైభవంగా విద్యుత్ కాంతులునడుమ స్వామిని అలకరించి హంస వాహనంపై ఉంచి గ్రామంలో ఉత్సవము నిర్వహించారు హంస వాహన సేవకు ఉభమకర్తలుగా మోచర్ల మదు,ఉప్పల మోహన్, నల్లగుండ్ల గాందీ,వ్యహరించారు,

**ఆరాదన ఉత్సవాల్లో నేడు** ఆరాధన ఉత్పవాల్లో నేడు ఉదయం చిన్న శేష వాహన సేవ, రాత్రి గజ వాహన సేవ నిర్వహిస్తారు.చిన్న శేష వాహన సేవకు ఉబయకర్తలుగా శ్రీధర్,నరసింహరావు, ఎన్ సుబ్బరాజు,దీలిప్ కూమర్‌రెడ్డి,గజ వాఇహన సేవకు డివి నాయడు,అరుణమ్మ,( అమంచర్ల) పాల్గొన్నారు.

# భగవాన్ వెంకయ్యస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా : మాదాసు



కలువాయి ఆగస్టు 20 ప్రభాతవార్త అవదూత భగవాన్ వెంకయ్యస్వామి వారి సేవగా భావించి తన వంతుగా ఆలయాభివృద్ధికి కృషి చేస్తానని మాజీ ఎంఎల్‌సి వైసిపి సీనియర్‌నాయకులు మాదసు గంగాదరం తెలిపారు. మండలంలోని పెన్నబద్వేల్ కొండపైన వెలసియున్న భగవాన్ వెంకయ్యసా ్వమి వారిని అదే విధంగా శివపార్వతీలను మాదాసు ఆదివారం దర్శించుకొని పూజలు నిర్వహించారు.కొండ కింద ప్రాంతం నుండి స్వామి వారి సన్నిధి వరకు నూతనంగా ఏర్పాటు చేస్తున్న మెట్లు మార్గాన్ని మాదాసు పరిశీలించారు.అనంతరం విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు ఈప్రాంతంలో భక్తులు స్వామి వారి సన్నిధానంకు సౌకర్యంగా చేరు కునేందుకు షుమారు 3 కిలోమీటర్లు రోడ్డు మార్గానికి కృషి చేస్తానని తెలిపారు. అదే విధంగా 6 వందల అడుగుల దూరంతో 108 మెట్లు కాలినడకన భక్తులు వచ్చేలా ఏర్పాటు చేస్తున్న శ్రమదానకర్త అరిబోయిన కామేశ్వరరావును ఆయన అభినందించారు. అదే విధంగా ఎన్నడు లేని విధంగా కొండ చుట్టు కిలోమీటర్ దూరంతో గిరిప్రదక్షణ కొరకు బాటమార్గాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి పౌర్ణమి నాడు ఆలయ నిర్వాహకులు గిరి ప్రదక్షణకు శ్రీకారం చుట్టుడం శుభపరిణామమని మాదాసు తెలిపారు.తన జన్మస్థలమైన కుల్లూరు ప్రాంతానికి వచ్చినప్పుడు వెంకయ్యస్వామి వారిని దర్శనం చేసుకోవడం ఆనవాయితీ అని ఆయన చెప్పారు. 6 లక్షల వ్యయంతో 108 మెట్లు మార్గాన్ని భక్తుల సహాయసహకారాలతో ఏర్పాటు చేయడం జరిగిందని అదే విధంగా బద్వేలు గ్రామానికి చెందిన పత్తిపాటి పెంచలయ్య ,ప్రశాంతి దంపతులు భక్తుల సహకారంతో ఈకార్యక్రమాన్ని నిర్వరామంగా సాగిస్తున్నామని నిర్వాహకులు కామేశ్వరరావు తెలిపారు.ఈకార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు కె మాదవ్, గ్రామస్తులు, వింజం బాబురావు, కలువాయి గ్రామ మాజీ సర్పంచ్ గుడిగుంట శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, బి.వి

## కామాక్షితాయి సేవలో మంగళగిరి కమీషనర్



**బుచ్చి ఆగస్టు 20 ప్రబాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జు నస్వామి కామాక్షితాయిని తాడేపల్లి మరియు మంగళగిరి కమీషనర్ యు.శారదాదేవి వారి కుటుంబసభ్యులతో దర్శించుకున్నారు.ఈ సందర్భంగా దేవస్ధానం చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు,దేవస్ధాన కార్యనిర్వహణాధికారి డబ్బుగుంట వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు ఆలయ సిబ్బంది అతిధులను ఆహ్వానించారు.స్వామి అమ్మవార్ల దర్శనం కల్పించి వారి గోత్రనామాలతో పూజలు చేశారు. అతిధులను శేషవస్త్రంతో సత్కరించి తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

# పేద పిల్లలను సంయుక్త సేవా సంస్థ సంరక్షించడం అభినందనీయం



**కావలి, ఆగస్టు 20 ప్రభాతవార్త** సంయుక్త సేవా సంస్థ పేద పిల్లలను సంరక్షించడం ఎంతైనా అభినందనీయమని ఎన్‌ఆర్ఐ దంపతులు డాక్టర్ బెజవాడ వినీల్, డాక్టర్ బెజవాడ సాలా సదాప్స్ తెలిపారు. కావలి పట్టణంలోని ప్రముఖ వైద్యులు డాక్టర్ బెజవాడ రవికుమార్, డాక్టర్ బెజవాడ విజయల కుమారుడు, కోడలు వృత్తిరీత్యా విదేశాల్లో వుంటున్న డాక్టర్ బెజవాడ వినీల్, డాక్టర్ బెజవాడ సాలా సదాప్స్‌లు స్థానిక వెంగళరావునగర్‌లోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో సంస్థ సంరక్షణలో వున్న పిల్లలను ఆదివారం సందర్శించారు. వారితో ఎంతో ఆప్యాయంగా గడిపారు. పిల్లల్ని దగ్గరకు తీసుకొని వారి కుటుంబ పరిస్థితిని తెలుసుకున్నారు. అనంతరం ఎన్‌ఆర్ఐ దంపతులు డాక్టర్ బెజవాడ వినీల్, సాలా సదాప్స్‌లు మాట్లాడారు. సంయుక్త సేవా సంస్థ ద్వారా దాతల సహకారంతో నిర్వహిస్తున్న పేద పిల్లల సంరక్షణ విభాగం చాలా మంది పిల్లలకు ఆసరాగా వుందని తెలిపారు. తాము కూడా ఈ సంస్థ ద్వారా ముగ్గురు ఆడ పిల్లలను సంరక్షిస్తున్నామని తెలిపారు. ఈ రోజు పిల్లలను కలవడం చాలా సంతోషంగా వుందన్నారు. ఇంకా మరికొందరు దాతలు ముందుకొచ్చి ఇటువంటి పిల్లలను అక్కున చేర్చుకొని వారిని సంరక్షించాలని తెలిపారు. తాము కూడా తమ స్నేహితుల ద్వారా మరికొంత మంది పిల్లలను సంరక్షణకై ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సందర్భంగా పిల్లలకు అండగా నిలిచిన దాతలకు వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు సంస్థ గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్రలు పాల్గొన్నారు.

## విజయవంతంగా 100 రోబోటిక్ మోకాలి శస్త్రచికిత్సలు

**నెల్లూరు ఆగస్టు 20, ప్రభాతవార్త-వైద్యం** అనతి కాలంలోనే 100 రోబోటిక్ మోకాలి శస్త్రచికిత్సలను విజయవంతంగా పూర్తి చేశామని అపోలో ఆసుపత్రి ఆర్థోపెడిక్ సీనియర్ కన్సల్టెంట్, రోబోటిక్ నీ సర్జరీస్ స్పెషలిస్ట్ డాక్టర్ మదన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని అపోలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో నూరు రోబోటిక్ మోకాలి శస్త్రచికిత్సలు పూర్తి చేసిన తరుణంలో మదన్‌మోహన్‌రెడ్డి, ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ శ్రీరామ్‌సతీష్, ఆ ఆసుపత్రి సీఈఓ నవీన్ విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాధారణంగా మోకాలి శస్త్రచికిత్స గతంలో సాధనాలపై ఆధారపడకుండా ప్రత్యేక శస్త్రచికిత్సల పరికరాలతో మోకాలి మార్పిడి అమరికను అంచనా వేసి చేసేవారన్నారు. ఈ చికిత్స పూర్తిగా వైద్యుడి ఆదారపడి ఉండేదన్నారు. ఆ సాంప్రదాయానికి స్వస్తి పలికి, నేడు రొబొటిక్ అపోలో ఆసుపత్రి అందుబాటులోకి తెచ్చిన రొబోటిక్స్ సర్జరీతో త్రీడీ సిటీ ఆధారిత వర్చువల్ ప్లాన్ సహాయంతో వైద్యుడు ఒ ప్రణాళికాబద్ధంగా శస్త్రచికిత్స చేసే అవకాశం ఉందన్నారు. తద్వారా ఎముకల్లో ఉన్న లోపాలను గుర్తించి, ఖచ్చితత్వ శస్త్రచికిత్స చేయవచ్చన్నారు. అలాగే చికిత్స సమయంలో రోగి ఇతర కణజాలాలు దెబ్బతినవని, గాయం శాతం కూడా తగ్గి రోగి త్వరగా కోలుకునేందుకు రోబోటిక్స్ సర్జరీ ఎంతో సురక్షితమన్నారు. తాము కూడా వైద్య వృత్తిలో వస్తున్న మార్పులకు అనుగుణంగా శిక్షణలు తీసుకుంటూ ప్రజలకు మెరుగైన వైద్యసేవలను అందిస్తున్నామని తెలిపారు. వైద్య బృందం ఈ సందర్భంగా కేకును కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సదావకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ సమావేశంలో డాక్టర్ వివేకానందరెడ్డి, డాక్టర్ శశిధర్‌రెడ్డి, డాక్టర్ పమ్మి కార్తీక్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## అభివృద్ధిని గుర్తు చేస్తున్న ప్రజలు



నెల్లూరు ఆగస్టు 20, ప్రభాతవార్త-వైద్యం ఓటర్ వెరిఫికేషన్‌లో భాగంగా ఏ ఇంటికి వెళ్ళినా గత టీడీపీ హయాంలో నేను చేసిన అభివృద్ధిని ప్రజలు గుర్తు చేస్తుండడం ఎంతో సంతోషంగా ఉందని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని 49వ డివిజనులో ఇంటింటికి ఓటర్ వెరిఫికేషన్‌లో నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ ఆశీస్సులు, సహకారం ఉంటే రానున్న రోజుల్లో నగరాన్ని ఒక మోడల్ సిటీగా తీర్చిదిద్దుతామన్నారు. 246 బూత్‌ల్లో 750 మంది ఓటర్లను పలకరించానని వారందరూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావాలని కోరుకుంటుండడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## తల్లి కూతుళ్ళపై దాడి



**ఇందుకూరుపేట, ఆగస్టు 20, ప్రభాతవార్త** మండ లంలోని పాములవారిపాలెం గ్రామంలో ఎస్.కె వహీదా,కూతురు జాస్మిన్ అను తల్లి కూతుళ్ళపై అత్త,ముగ్గురు కొడుకులు విచక్షణారహితంగా కొట్టి గాయపరిచిన సంఘటన చోటుచేసుకుంది.బాధితుల వివరాల మేరకు పాములవారిపాలెంకు చెందిన ఎస్కే వహిదా తన కూతురుతో ఇంట్లో ఉండంగా తన విడాకులు తీసుకున్న భర్త ఎస్‌కె హుమా యన్,ఎస్‌కె హుస్సేన్,మహమ్మద్ రఫీ, మస్తాన్‌బి అనే నలుగురు వ్యక్తులు కలిసి తనపై,తన కూతురు జాస్మిన్‌పై విచక్షణా రహితంగా ఇనుప చువ్వలతో దాడి చేశారని వాపోయారు.రెండు రోజుల ముందు తాను లేని సమయంలో ఒక లాయరుతో ఆ నలుగురు వ్యక్తులు కలిసి తన ఇంటిలోని సామానును పగలగొట్టారని పేర్కొన్నారు.వివరాలు తెలుసుకున్న స్ధానిక పోలీస్‌స్టేషన్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని బాధితులపై జరిగిన దాడిలో గాయాలను పరిశీలించి వివరాలు సేకరించారు.గాయపడిన వహీదాని,ఆమె కుమార్తె జాస్మిన్‌ను 108వాహనంలో నెల్లూరు గవర్నమెంట్ హాస్పిటల్‌కు చికిత్స నిమిత్తం తరలించారు.

## చంద్రబాబుతోనే సంక్షేమం




**నెల్లూరు ఆగస్టు 20, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతోనే రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం సాధ్యమౌతుందని తెలుగుదేశం పార్టీ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే, రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వెల్లడించారు. ఆదివారం రూరల్ నియోజకవర్గంలోని కలివెలపాళెం, పెనుబర్తి గ్రామాలలో జరిగిన మహాశక్తి చైతన్య రథయాత్ర కార్యక్రమంలో కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, రూరల్ నియోజకవర్గ పరిశీలకులు రాచమల్లు శ్రీనివాసులురెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్ళపాక అనూరాధ, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ నేను ఏ కార్యక్రమం చేపట్టినా మహిళల ఆశీస్సులతోనే ముందుకు సాగుతానన్నారు. మరలా నన్ను ఎమ్మెల్యేగా గెలిపించి మీ సేవ చేసుకునే భాగ్యం కలిగించమని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వి వెంకటేశ్వర్లుయాదవ్, సీహెచ్ సురేంద్రరెడ్డి, సీహెచ్ శ్రీనివాసులురెడ్డి, ఏ ఈశ్వరయ్య, ఆర్ మధుబాబు, వసంత్‌రెడ్డి, పి కామయ్య, జి పోతయ్య, సుధీర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, వి విజయ్‌కుమార్, రామ్‌మోహన్‌రెడ్డి, జి భాస్కర్, సుమంత్‌రెడ్డి, డి శీనయ్య, శివప్రసాద్‌నాయుడు, శంకరయ్య, వెంకటకృష్ణయ్య, మస్తానయ్య, వెంకయ్య, పెద్దమునయ్య, హాజరత్తయ్య, వెంటకరమణయ్య, ఇబ్రహీం, వెంకటశేషయ్య, శ్యామయ్య, కిష్టయ్య, మల్లి, ప్రేమ్‌కుమార్, వెంకటేశ్వర్లు, పి మల్లిఖార్జున్, షబ్బీర్, జి

# సకల వసతులు వైకాపా పాలనలోనే



తోటపల్లి గూడూరు,ఆగస్టు20,ప్రభాతవార్త దళితులకు సకల వసతులు వైకాపాపాలనలోని జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో నేతలు పేర్కొన్నారు.మండలకేంద్రంలో ఆదివారం వైకాపా నేతల ఆధ్వర్యంలో పత్రికా వలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా విలుకానిపల్లి లో టిడిపి నేతల విమర్శలను తిప్పికొట్టారు.వారు ఆరోపించిన అన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పారు. విలుకానిపల్లిలో తాను కాపురం లేదని చెబుతున్న నేతలు వారి మాజీ సర్పంచ్ త్రోవగుంట శివయ్య నెల్లూరు నుంచి వచ్చి రాజకీయాలు చేస్తున్నారని వైకాపా చేస్తున్న అభివృద్ధి పనులలో చురుకుగా పాల్గొంటున్నానని తెలిపారు.నరుకూరు అభివృద్ధిపై వైకాపా నేతల మొసలి పరంధామయ్య రఘుబాబు చేసిన విమర్శల నూతన యాసలో సమయస్ఫూర్తిగా మాట్లాడి ఆరోపణలను ఖండించారు.నరుకూరు స్మశాన విషయం బీసీల ఇళ్లస్థలాల విషయంలో కోర్టుకు పోయినందుకే పనులు ఆలస్యమైనట్లు చెప్పారు.పాఠశాలల ముఖ చిత్రం పూర్తిగా మారిపోయి వైకాపాపాలనలో పిల్లలకు వసతులు చేకూరినట్లు అన్నారు.మల్లికార్జునపురంపై చేసిన విమర్శలకు ఎంపీటీసీ బల్లి చంద్రశేఖర్‌గట్టిగా ఖండించారు.రఘుబాబు వాస్తవంగా సమాచారం తెలుసుకోవాలని హితవు పలికారు.తమ గ్రామాన్ని దత్తత పరుతో మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి బడా కంపెనీల వారి నుంచి దండకాలు చేయడాన్ని గుర్తుచేశారు.ప్రస్తుత వ్యవసాయశాఖామంత్రి స్వయంగా భూములు కొనుగోలు చేసి పేద వర్గాలకు ఇంటి స్థలాలు కేటాయించారన్నారు.తమ గ్రామంలో ఉన్న చల్లా యానాదులు ఇక్కడ వారు కాకపోయినా వారికి స్థలాలు కేటాయించి ఇంటి నిర్మాణాలు చేపడుతున్న సంగతి వారు తెలుసుకోవా లన్నారు.ఇతర ఆరోపణలను నేతలు తీవ్రంగా ఖండించారు. దళిత నాయకులు పాల్గొన్నారు.

## నేడు కావలిలో జరిగే దళిత సంఘాల ధర్నాని జయప్రదం చేయండి

**బిట్రగుంట, ఆగస్టు 20 ప్రభాతవార్త** శంభుని కాపులు, శంభుని రెడ్లు, అయోధ్య కాపులను ఎస్సీ జాబితాలో చేర్పించి వారికి రిజర్వేషన్లు వర్తింపజేసేలా చేస్తున్న ప్రయత్నాలను నిరసిస్తూ కావలి ఆర్డీవో కార్యాలయం ఎదుట ఈ నెల 21వ తేదిన జరిగే దళిత సంఘాల మహాధర్నాను జయప్రదం చేయాలని జైభీమ్ అంబేద్కర్ సేవాదళ్ అధ్యక్షులు బత్తుల రవిచంద్ర ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. జిల్లా దళిత సంఘర్షణ సమితి,జైభీమ్ అంబేద్కర్ సేవాదళ్, దళిత ప్రజాసంఘాలు చేపట్టే ఈ ధర్నాలో ప్రతి దళితుడు తనవంతు పాత్రగా పాల్గొనాలని కోరారు. శంభుని కాపులు, శంభుని రెడ్లు, అయోధ్య కాపులు అంటరానితనానికి రారని వీరంతా అగ్ర కులానికి చెందిన వారని తెలిపారు. వీరి ఓట్ల కోసం వీరిని ఎస్సీ జాబితాలో చేర్పించి రిజర్వేషన్ కల్పించేందుకు ప్రయత్నాలు ముమ్మరంగా జరుగుతున్నందున ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. దీనివల్ల భవిష్యత్‌లో నిజమైన ఎస్సీ వర్గాలకు తీరని అన్యాయం జరుగుతుందని దీన్ని దృష్టిలో పెట్టుకొని జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని అవసరమైతే జిల్లా, రాష్ట్ర వ్యాప్త పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

## ఆదరణ కేంద్రానికి ఫ్యాన్లు, మంచాలు వితరణ




**బిట్రగుంట, ఆగస్టు 20 ప్రభాతవార్త** బోగోలు మండలం ముంగమూరు భవానీ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడే ఆదరణ కేంద్రానికి ఆదివారం గుంటూరుకు చెందిన అలబినా ఛారిటబుల్ ట్రస్ట్ మూడు మంచాలు, మూడు ఫ్యాన్లు వితరణగా అందజేశారని ఆదరణ కేంద్ర డైరెక్టర్ కె.సింహాద్రిరావు తెలిపారు. ఎటువంటి ప్రభుత్వ నిధులు లేకుండా నిరాదరణకు గురైన వారికి సేవలందిస్తున్న ఆదరణ కేంద్ర నిర్వాహకులు సింహాద్రిరావు దంపతులను అభినందిస్తూ వారు చేస్తున్న సేవలను గుర్తించి గుంటూరు నుండి తమ ట్రస్ట్ ద్వారా వితరణ అందజేస్తున్నట్లు ట్రస్ట్ ప్రతినిధి సెల్వరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి పోస్టల్ ఉద్యోగి దేవదాసు, రైల్వే ఉద్యోగి మురళి తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు పిల్లల విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి

**కావలి రూరల్, ఆగస్టు 20 ప్రభాతవార్త** తల్లిదండ్రులు వారి పిల్లల విషయంలో తగు జాగ్రత్తలు తీసుకొని సెలవుదినాల్లో మీ స్వగ్రామాలకు తీసుకెళ్లే పద్ధతిని మార్చుకోవాలని కావలి సహాయ బిసి సంక్షేమాధికారి కె.సుధాకర్ తెలిపారు. కావలి బిసి బాలికల కళాశాల వసతి గృహంలో ఆదివారం వసతి గృహ సంక్షేమాధికారిణి నాగేశ్వరి, బిసి బాలికల వసతి గృహ సంక్షేమాధికారిణి విజయలక్ష్మిల ఆధ్వర్యంలో తల్లిదండ్రుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎఎస్‌డబ్ల్యు సుధాకర్ మాట్లాడుతూ సెలవుదినాలలో విద్యార్థులను మీ గ్రామాలకు తీసుకెళ్లకుండా వసతి గృహంలోనే వుంచి శ్రద్ధగా చదువుకునే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ఇస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వసతి గృహాలలో చదువుకున్న వారు ఎంతో మంది ఉన్నత స్థితిలో వున్నారని తెలిపారు. ఇక్కడ వుండే విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. వసతి గృహ అధికారులు విద్యార్థులకు ప్రభుత్వం ఇస్తున్న మెనూను తప్పక పాటించాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు నెలకు ఒకసారైనా తమ పిల్లలు ఏ విధంగా చదువుకుంటున్నారని వసతి గృహాలను సందర్శించాలన్నారు. విద్యార్థుల బోధనను, భోజనాన్ని పరిశీలించి ఏమైనా అవకతవకలు జరిగినట్లయితే తమ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిశీలించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు శ్రద్ధగా, క్రమశిక్షణగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ సమావేశంలో విశ్రాంత వసతి గృహ సంక్షేమాధికారి ఎస్.కె.ఖాదర్‌బాషా, విశ్వోదయ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని లక్ష్మిమాధవి, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కాపులను సత్కరించిన కావలి మండల టిడిపి నేతలు



**కావలి రూరల్, ఆగస్టు 20 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం తుమ్మలపెంట పంచాయతీ పెదరాముడుపాలెం గ్రామంలో నూతనంగా కాపులను ఎన్నుకున్న సందర్భంగా ఆదివారం తెలుగుదేశం పార్టీ తుమ్మలపెంట పంచాయతీ అధ్యక్షులు మస్తాన్, ప్రధాన కార్యదర్శి యం.యస్.గౌడ్, టిడిపి సీనియర్ నాయకులు వనమి తిరుపతి, వాయిల కనకయ్య, తదితర టిడిపి నాయకులు వారిని దుశ్శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

## భారతదేశానికి సాంకేతిక విప్లవాన్ని తీసుకొచ్చిన ఘనత రాజీవ్‌గాంధీదే



**కావలి, ఆగస్టు 20 ప్రభాతవార్త** భారతదేశానికి సాంకేతిక రంగంలో ఒక విప్లవాన్ని తీసుకొచ్చిన ఘనత మాజీ భారత ప్రధాని రాజీవ్‌గాంధీకే దక్కుతుందని కాంగ్రెస్ పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్, ప్రముఖ న్యాయవాది చింతాల వెంకట్రావు తెలిపారు. భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా కావలి ట్రంకురోడ్డులోని ఆర్‌అండ్‌బి బంగ్లా ఎదురుగా వున్న రాజీవ్‌గాంధీ విగ్రహానికి చింతాల వెంకట్రావు ఆధ్వర్యంలో ఆదివారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. జోహార్ రాజీవ్‌గాంధీ అంటూ నినాదాలు చేశారు. అనంతరం చింతాల వెంకట్రావు మాట్లాడుతూ భారతదేశానికి ఎన్నో విప్లవాత్మకమైన సంస్కరణలు తీసుకువచ్చి ప్రపంచ శాంతిలో భాగంగా శ్రీలంక దేశంలో చేపట్టిన శాంతి ప్రక్రియలో తమిళ మిలిటెంట్లు ఆయనను బలితీసుకోవడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మన మధ్య లేకపోయినా భారతదేశానికి ఆయన తీసుకొచ్చిన సంస్కరణలు మాత్రం మన మధ్యలోనే వున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి లేళ్ళపల్లి సురేష్‌బాబు, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మానస, కరుణాకర్, అంకయ్య, మధు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సోమవారం లోగా నూరుశాతం లక్ష్యాలు పూర్తికావాలి



కోవూరు , ఆగస్టు20 ప్రభాతవార్త : ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఆదేశాల మేరకు ఓటరు నమోదు ప్రక్రియ కార్యక్రమం సోమవారం లోగా నూరుశాతం పూర్తికావాలని తహసీల్దార్ ఎం. పద్మజ అన్నారు. ఈ మేరకు ఆదివారం ఆమె కోవూరు మండలంలోని పలు పోలింగ్ బూత్‌లను ఆకస్మికంగా పరిశీలించి బీఎల్‌వోలకు పలు సూచనలు చేశారు. ప్రస్తుతం చేపడుతున్న ప్రక్రియను మరింత వేగవంతం చేసి సకాలంలో పూర్తిచేసేలా బీఎల్‌వోలు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ పరిశీలనలో ఆమె వెంట రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రమణయ్య, ఏఎస్‌వో చంద్రశేఖర్, బీఎల్‌వోలు ఉన్నారు.

## ఎన్నికల ముందు ముస్లిం టోపీ.. తర్వాత వారికి కుచ్చుటోపీ



**కోవూరు , ఆగస్టు20 ప్రభాతవార్త** : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికలకు ముందు ముస్లిం టోపీ పెట్టుకుని వారికి అనేక వాగ్దానాలు చేసి తర్వాత వారికి కుచ్చుటోపీ పెట్టారని కోవూరు నియోజకవర్గ జనసేన కేర్ టేకర్‌లు చప్పిడి శ్రీనివాసులురెడ్డి, గుడి హరికుమార్‌రెడ్డిలు పేర్కొన్నారు. కోవూరు మండలం పడుగుపాడులోని కాటంరెడ్డి రామచంద్రారెడ్డి నగర్‌లో ఉన్న షాదీ మంజిల్‌ను ఆదివారం మండల జనసేన అధ్యక్షుడు అల్తాఫ్ ఆధ్వర్యంలో వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1999వ సంవత్సరంలో అపనపతి టీడీపీ ఎమ్మెల్యేగా ఉన్న ప్రసన్నకుమార్‌రెడ్డి ఈ భవనాన్ని నిర్మించారని, 10 సంవత్సరాలకే ఈ షాదీ మంజిల్ శిథిలావస్థకు చేరుకుందన్నారు. పేద ముస్లింలకు గత ప్రభుత్వం ఇస్తున్న దుల్హన్ పథకాన్ని నాలుగేళ్లుగా పట్టించుకోకుండా ప్రస్తుతం ఎన్నికల వేళలు సమీపిస్తున్న నేపథ్యంలో ఈ పథకానికి తెర లేసారన్నారు. ప్రస్తుతం ఈ పథకం పొందాలంటే పెళ్లి కొడుకు, పెళ్లికూతురు తప్పనిసరిగా 10వ తరగతి పాసై ఉండాలనే నిబంధన పెట్టడంతో పేద ముస్లింలకు ఈ పథకం మంజూరు కాలేదన్నారు. మదరసాలను మూసివేసి, హజ్ యాత్రలకు సబ్సిడీని ఆపివేసి ఈ ప్రభుత్వం ముస్లిం సోదరులను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. కోవూరు ఎమ్మెల్యేకు ఎంతసేపటికి పవన్ కళ్యాణ్‌ను తిట్టడమే తప్ప ఇటువంటి కార్యక్రమాలపై దృష్టి పెట్టిన దాఖలాలు లేవన్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు స్పందించి గృహ నిర్మాణ శాఖ గోడౌన్‌గా వాడుతున్న ఈ షాదీ మంజిల్‌ను ముస్లింలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనసేన కార్యదర్శి ముల్లా మున్వర్ బాషా, జనసేన నేతలు మాధవ్, బాబి, మాబాసా, లోకేష్, మోహన్, పవన్, జ్యోతిష్, తదితరులు ఉన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన నిరంజన్‌బాబురెడ్డి



**కోవూరు , ఆగస్టు20 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామానికి చెందిన కె. మల్లికార్జున మంజుల కుమార్తె వల్లిక వివాహానికి ఆదివారం రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి హాజరై వధూవరులను ప్రత్యేకంగా ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీకుమారి, ఉప సర్పంచ్ మోషా, మండల సచివాలయాల కన్వీనర్ ప్రసాద్, అరుణ, తదితరులు ఉన్నారు.

## మహిళల ప్రోత్సాహంతో తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవడం ఖాయం



**కావలి, ఆగస్టు 20 ప్రభాతవార్త** మహిళల ప్రోత్సాహంతో తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవడం ఖాయమని మహాశక్తి మహిళలు తెలిపారు. కావలి పట్టణ 40వ వార్డులో కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశాలతో ఆదివారం మహాశక్తి మహిళలు మహాశక్తి కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలను అందజేశారు. ఇళ్ల వాకిళ్లకు మహాశక్తి స్టిక్కర్లను అతికిస్తూ తెలుగుదేశం పార్టీ ప్రచారాన్ని నిర్వహించారు. మహిళలతో రచ్చబండ కార్యక్రమం జరిగింది. చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలి, మాలేపాటి నాయకత్వం వర్ధిల్లాలి, మహాశక్తి వర్ధిల్లాలి అంటూ మహిళలు నినాదాలు చేశారు. చంద్రబాబు ప్రకటించిన మిని మేనిఫెస్టోలో మహిళలకు వున్న సౌలభ్యాలను అందరికి అర్థమయ్యేలా వివరించారు. చంద్రబాబుని గెలిపించుకోవడమే మహాశక్తి ధ్యేయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాశక్తి మహిళా నేతలు కొల్లూరు అశ్వని, గోళ్ళ అమరజ్యోతి, రాపూరి రాధమ్మ, జహీరా బేగం, తెలుగుదేశం పార్టీ ముఖ్యనాయకులు షేక్ రఫీ, ఫారూఖ్, జమ్మూ శ్రీనివాసులు, పసుపులేటి ఆనందమ్మ, బి.పద్మ, అధిక సంఖ్యలో యువత, మహిళలు పాల్గొన్నారు.

## కాపు, బలిజ, తెలగ జేఏసీ కన్వీనర్‌గా నియామక పత్రాన్ని స్వీకరిస్తున్న గంగిశెట్టి

**నెల్లూరుటౌన్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** కాపు, బలిజ, తెలగ, ఒంటరి తూర్పు కాపు రాష్ట్ర అధ్య క్షులు శ్రీనివాస్‌నాయుడు ద్వారా నెల్లూరు జిల్లా కన్వీనర్ గంగిశెట్టి నరసింహ రాయల్ నియామక పత్రాన్ని స్వయంగా అందుకున్నారు. ఆదివారం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసులు నాయుడు నెల్లూరు పర్యటనలో భాగంగా గంగిశెట్టి నరసింహ రాయల్ మర్యాద పూర్వకంగా ఆయనను కలిసి శాలువా కప్పి పూలగుత్తులతో ఘన సన్మానం చేశారు. తనను గుర్తించి తనపై నమ్మకంతో జిల్లా కన్వీనర్‌గా బాధ్యతలు అప్పగించిన శ్రీనివాసులునాయుడుకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ జీవి తాంతం రుణపడి ఉంటానని పేర్కొన్నారు. జాతి అభివృద్ధికి తమ శక్తి వంచన లేకుండా పని చేస్తా మని ఈ సందర్భంగా నరసింహ స్పష్టం చేశారు.




## త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా మాదిగల రాజకీయ చైతన్య ర్యాలీలు




నెల్లూరుటౌన్, ఆగస్టు 20, ప్రభాతవార్త: త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కేంద్రంలో మాదిగల రాజకీయ చైతన్య ర్యాలీలు, అవగాహన సదస్సులు నిర్వహిస్తామని సీమాంధ్ర ఎమ్మార్పీయస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పందిటి సుబ్బయ్య మాదిగ స్పష్టం చేశారు. మొదటిగా నెల్లూరులో ఆదివారం నిర్వహించిన మాదిగల రాజకీయ చైతన్య ర్యాలీ విజయవంతమైందన్నారు. ఈ ర్యాలీ ఏబీఎన్ కాంపౌండ్ నుంచి ప్రారంభమై వీఆర్‌సి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు మాదిగలకు ప్రాధాన్యత కల్పించకుండా కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుంటున్నారని, రాజకీయ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పే సమయం దగ్గర పడిందన్నారు. 2024 ఎన్నికల్లో మాదిగలందరూ ఏకమై ఓటు హక్కు ద్వారా తమ సత్తా ఏంటో చూపిస్తామన్నారు. మాదిగలకు రాజకీయ ప్రాధాన్యత ఉంటేనే తమ పూర్తి స్థాయి మద్దతు ఉంటుందన్నారు. 16 ఎమ్మెల్యేలు, 4 ఎంపీ స్థానాలతో పాటు ఎమ్మెల్సీ, నామినేటెడ్ పదవుల్లో కూడా తగిన ప్రాధాన్యత కల్పించాలన్నారు. ఎస్సీ కమిషన్ చైర్మన్‌గా ఎస్సీలోని ఒకే ఒక్క సామాజిక వర్గానికి నియమిస్తున్నారని, నెల్లూరులోని మాదిగలకు ఎస్సీ కమిషన్ చైర్మన్ పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 52 లక్షలు, జిల్లా వ్యాప్తంగా 4 లక్షల పై చిలుకు మాదిగలు ఉన్నప్పటికీ మాదిగల భవిష్యత్తు ఎక్కడి గొంగళి అక్కడే అన్న చందంగా ఉందన్నారు. జిల్లాలో మాదిగల సమస్యలు చర్చించుకునేందుకు భవనం లేదని, డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ భవన నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలం కేటాయించి భవనాన్ని నిర్మించాలని డిమాండ్ చేశారు.పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళుతున్నా అదిగో ఇదిగో అంటూ మభ్యపెడుతున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో బాబు జగ్జీవన్ రామ్ భవనాలను ప్రభుత్వమే నిర్మించాలని డిమాండ్ చేశారు. పోరాటాల ద్వారానే తమ డిమాండ్‌లుసాధించుకోవచ్చని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఎపి ఎమ్మార్పీయస్ రాష్ట్ర అధ్యక్షుడు పేరిపోగు వెంకటేశ్వరరావు మాదిగ మాట్లాడుతూ రాజకీయ వాటా హక్కు సాధన కోసం ఐక్యంగా పోరటం చేయలసిన అవశ్యకత ఎంతైన ఉందని పిలుపు ఇచ్చారు.ఈ ర్యాలీలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంరక్షణ, సేవా సమితి అధ్యక్షులు కాకి శ్రీనివాసులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఐక్యవేదిక నాయకులు కుడుముల సుబ్బారావు,విజయకుమార్ మాతంగి కృష్ణ, దేగా రాఘవేంద్ర , కొమ్మల కృష్ణయ్య ,అనందరావు,వెంకటరావు, సీమాంధ్ర ఎమ్మార్పీయస్ జిల్లా అధికార ప్రతినిధి ,వెంకటగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ గోవిందు రంగయ్య, పెంచలమ్మ ,రఘు, వెంకయ్య తదితర ఎమ్మార్పీయస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మాది వై.సి.పి కుటుంబమే వేములపాడు వార్డుమెంబర్ల వెల్లడి



జలదంకి,ఆగస్టు20,ప్రభాతవార్తఃజలదంకి మండలం వేములపాడు పంచాయతి వార్డు మెంబర్లగా ఎన్నిక కాబడిన 7,4 వార్డు వెంబర్లు తాము వై.సి.పి కుటుంభ సభ్యులమని వెల్లడించారు.ఆదివారం పంచాయతీ పరిధిలోని కోదండరామపురం శ్రీనివాసులరెడ్డి నివాసంలో జరిగిన కార్యక్రమంలో వారిరువురికి వై.కా.పా మండల కన్వీనర్ చేవూరి జనార్ధన్‌రెడ్డి పార్టీ కండువకప్పి అభినందించారు.పంచాయతీ అభివృద్ధికి మీసేవలు ఎంతో అవసరం కావున గుర్తెరిగి మీమీద నమ్మకంతో గెలిపించిన ప్రజల ఆకాంక్షలకనుగుణంగ మసలుకోవాలని జనార్ధనరెడ్డి వారికి సూసించారు.నూతన సభ్యులు మాట్లాడుతు మేము టి.డి.పి మద్దతుదారులని ముద్రవేయడం బాధకలిగించిందని కన్వీనర్ చేవూరి జనార్ధన్‌రెడ్డి ఆదేశాల ప్రకారం నడుచుకొంటు పంచాయతీ అభివృద్ధిలో బాగస్వాములౌతామని స్పష్టంచేశారు.అలాగే పంచాయతీ 9వవార్డు,3,1,2,8వార్డు సభ్యులుకూడా జనార్ధన్‌రెడ్డిని కలసి శుభాకాంక్షలు తెలియజేశారు.పార్టీ కండువ కప్పుకొని జనార్ధన్‌రెడ్డి ఆదేశాలే మాకు శిరోదార్యంగ నడుసుకుంటామని ప్రకటించారు.ఈసందర్భంగ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతు మండలంలో కమ్మవారిపాళెం,సోమవరప్పాడు,చినక్రాక,వేములపాడు వార్డుమెంబర్లుతో మొత్తం ఐదుగురు సభ్యులు తమ మద్దతుదారులు గెలుపొందినట్లైందని తెలియజేశారు.దీంతో జలదంకి వైకాపాకి కంచుకోటన్న విషయం మరోమారు ఋజువైందని అన్నారు.కాకాపోలే లింగరాజు అగ్రహారం పంచాయతీ సర్పంచ్ బరిలో తమపార్టీ సానుబూతిపరులు ఇద్దరు నిలవడంతోనే తమ ఓటు బ్యాంక్‌ను ఇద్దరు పంచుకున్నారన్నారు.పోలైన ఓట్లలో మాపార్టీకి 664ఓట్లు వచ్చాయని,టి.డి.పి మద్దతుదారుకు 447ఓట్లు రావడంతో ఆయన గెలుపొందారని వివరించారు.అంతేకాని అక్కడ తెలుగుదేశంపార్టీకి అదనంగ ఒరిగిందేమిలేదని తమవెంటే పంచాయతీ ప్రజలు వున్నారన్న విషయం మరోమారు స్పష్టమైందని తెలియజేశారు.ఏదిఏమైనా ఇలాంటి చిన్న,చిన్న విషయాలను సరిచేసి మండలంలో అందరిని ఏకత్రాటిపై నిలిపి పార్టీని మరింత బలోపేతం చేస్తామని జనార్ధన్‌రెడ్డి తెలియజేశారు.ఫలితంగ రాబోయే జనరల్ ఎలక్షన్‌లో ఉదయగిరి నియోజకవర్గంలో మేకపాటి రాజమోహన్‌రెడ్డికి బారీ మెజారిటీతో విజయదుందుబిమోగంచడం ఖాయమని ఆయన అన్నారు.ఈకార్యక్రమంలో వైకాపా నేతలు తక్కోలు నరాయణరెడ్డి,అన్నారెడ్డి చంద్రశేఖరరెడ్డి,కృష్ణారెడ్డి,జ్యోతి రామచంద్రయ్యకాకాని మహదేవ,కాకాని జనార్ధన్,గట్టుపల్లి పంచాయతి ఉపసర్పంచ్ గుమ్మలంపాటి సుబ్బారావు, తదితర కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## పవన్‌కళ్యాణ్‌కు ఒక్క అవకాశం ఇద్దాం



**కావలి రూరల్, ఆగస్టు 20 ప్రభాతవార్త** జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్‌కు ఒక్క అవకాశం ఇద్దామని కావలి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు సిద్దు తెలిపారు. కావలి నియోజకవర్గంలో ప్రతి గడపగడపకు జనసేన సిద్దాంతాలు, పవన్‌కళ్యాణ్ ఆశయాలను తీసుకెళ్లాలనే ఆలోచనతో జనంలోకి జనసేన కార్యక్రమాన్ని ప్రారంభించి 144 రోజుల నుండి కావలి నియోజవర్గంలో ప్రతి పల్లెకు వెళ్లాలని జనసేన నాయకులు సిద్దు ఆధ్వర్యంలో కావలి రూరల్ మండలంలోని పలు గ్రామాలలో గడపగడపకు ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్బంగా సిద్దు మాట్లాడుతూ కావలి నియోజకవర్గంలో ఒక్క పంచాయతీలో నిధులు లేవని కేంద్రం ద్వారా వచ్చిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం రాత్రికి రాత్రి లాగేసుకుంటుందని తెలిపారు. ఏ పంచాయతీలో కూడా అభివృద్ధి లేదని సిసి రోడ్లు, వీధి దీపాలు లేక ప్రజలు ఎంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్రంలో ముఖ్యంగా కావలి నియోజకవ ర్గంలో ఎటువంటి అభివృద్ధి లేదని అధికారం వుందని అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలు పెరిగిపోయాయని యువతకు ఉపాధి లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన యువనాయకులు చేవూరు నాయబ్, సాయి, మల్లి, రావినూతల చిన్నా, చంటి, వావిరాధ్, విజయ్, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

CONSULTANCY
★ WAITING FOR TATA AIA TERM INSURANCE (With Returns & Wealth Creation) Call: Expert In Term Insurance: 9652430685.
(Ro.No.22620)

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## మారంరెడ్డిపల్లి సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తా



**సీతారామపురం ఆగష్టు 20 ప్రభాతవార్త** మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్‌రెడ్డిని జడ్పిటిసి చెరుకుపల్లి రమణారెడ్డితో కలిసి సొసైటీ అద్యక్షులు రామిశెట్టి తిరుపతయ్య శనివారం బ్రాహ్మణపల్లిలోని మేకపాటి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రామిశెట్టి తిరపతయ్య మాట్లాడుతు తనపై ఎంతో నమ్మకం ఉంచి మారంరెడ్డిపల్లి సొసైటీ అద్యక్షులుగా నియమించినందుకు మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సొసైటీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి తనపై మరింత బాద్యతలు పెరిగాయని మండలంలోని వ్యవసాయ రైతుల సమస్యల పరిష్కారం కోసం మరింత పనిచేస్తానని అన్నారు. తనపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా మండలంలో వైసిపి పార్టీని మరింత బలోపేతం అయ్యేలా పనిచేస్తానని అన్నారు. రాబోయే 2024 ఎన్నికలలో మరోసారి ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని శాసనసభ్యుడుగా మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని గెలిపించుకునేందుకు మరింత ఉత్సాహంతో పనిచేసి మండలంలో గతంలో లేని విధంగా అత్యధిక మెజార్టీ సాధించేలా పనిచేస్తామన్నారు. ఈకార్యక్రమంలో జడ్పిటిసి చెరకుపల్లి రమణారెడ్డి, సర్పంచ్ చింతనబోయిన దుర్గయ్యయాదవ్, మాజీ సొసైటీ అద్యక్షు పాణం రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జన్మభూమి రుణం తీర్చుకోవడానికే పల్లెపల్లెకు పసుపులేటి

**కావలి రూరల్, ఆగస్టు 20 ప్రభాతవార్త** జన్మభూమి రుణం తీర్చుకోవడానికి, పల్లెల్లో ప్రజలు పడుతున్న కష్టాలను తెలుసుకొని వారికి అండగా వుండేందుకే పల్లెపల్లెకు పసుపులేటి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని పసుపులేటి సుధాకర్(పిఎస్ఆర్) ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్ తెలిపారు. కావలి రూరల్ మండలం పెదపట్టపుపాళెం పంచాయతీ నందెమ్మపురం సమీపంలో వున్న నందీశ్వరాలయంలో పసుపులేటి సుధాకర్, సుగుణమ్మ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నందెమ్మపురం నుండి పసుపులేటి సుధాకర్ పల్లెపల్లెకు పసుపులేటి కార్యక్రమాన్ని ఆదివారం ప్రారంభించారు. మేళతాళాలతో, భారీ బాణాసంచాలతో, పూలవర్షం మధ్య పసుపులేటి సుధాకర్‌కు ప్రజలు భారీ స్వాగతం పలికారు. మహిళలు దారిపొడవునా దిష్టితీసి హారతులు పట్టి సాదరంగా ఆహ్వానించారు. గ్రామాల పెద్దలు ఆయనను దుశ్శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించి వారి అభిమానాన్ని చాటుకున్నారు. నందెమ్మపురం నందు పసుపులేటి సుధాకర్ స్వయం నిధులతో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్‌ను ప్రారంభించి గ్రామ ప్రజలకు అంకితం చేశారు. అనంతరం పసుపులేటి మాట్లాడారు. పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవడానికి కావలి నియోజకవర్గం మొత్తం పల్లెపల్లెకు పసుపులేటి కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. నా తల్లిదండ్రుల, అక్క, అన్న, చెల్లెలతో సమానంగా వారి సమస్యలు తెలుసుకొని నా వంతు సహకారం అందించేందుకు రావడం జరిగిందన్నారు. కరెంటు కష్టాలు నాకు తెలుసునని నా చిన్నతనంలో కరెంటు సరిగా లేక చదువుకోలేక ఎంతో ఇబ్బందులు పడ్డానన్నారు. అందుచేత పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రతి గ్రామంలో సెంట్రల్ లైటింగ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు నా వంతు సహాయ సహకారాలు అందించేందుకు రావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి వెంకటేశ్వర్లు, పంది పెనుగొండయ్యగౌడ్, గండికోట కృష్ణయ్య, గ్రామ కాపులు, పసుపులేటి సుధాకర్ అభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు



**వింజమూరు, ఆగస్ట్20ప్రభాతవార్త:** భారతదేశ దివంగత ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ 80వ జయంతి వేడుకలను వింజమూరులో ఘనంగా నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి మద్దూరు రాజగోపాల్‌రెడ్డి స్థానిక గ్రంథాలయంలో రాజీవ్‌గాంధీ చిత్రపటాన్ని బహూకరించి విద్యార్థులతో కలసి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశాన్ని సాంకేతికంగా అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు విజన్-2020 కార్యక్రమాన్ని ప్రారంభించి సాంకేతికత, కంప్యూటరైజేషన్ , టెలికం సేవలను అభివృద్ధి చేశారు. యువతకు అన్ని రంగాల్లో ప్రాధాన్యతను కల్పించాలనే ఉద్దేశంతో 18సంవత్సరాలకే ఓటుహక్కు కల్పించారన్నారు. భారతదేశ చరిత్రలో చిన్న వయసులోనే ప్రధానమంత్రిగా సేవలందించిన నాయకుడు రాజీవ్‌గాంధీ అన్నారు. ఈకార్యక్రమంలో గ్రంథాలయాధికారి జ్యోతి కొండయ్య, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన ఎస్సైకు సన్మానం



కోవూరు , ఆగస్టు20 ప్రభాతవార్త : కోవూరు పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైగా పనిచేస్తూ సీఐగా పదోన్నతి పొందిన డి. వెంకటేశ్వరరావును కోవూరు మండల పరిషత్ ఉపాధ్యక్షుడు ఎస్. నరసింహులురెడ్డి శాలువా, బొకేతో ఘనంగా సత్కరించి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదోన్నతి పొందిన ప్రాంతంలో కూడా మంచి పేరు తెచ్చుకోవాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ ప్రసాద్, వైసీపీ నేతలు వెంకటేశ్వర్లురెడ్డి, సుబ్రహ్మణ్యం, భరత్‌రెడ్డి, శివకుమార్‌రెడ్డిలు ఉన్నారు.

## మందుబాబులకు అడ్డాగామారిని స్వామి వివేకానంద పార్క్



చేజర్ల, ఆగస్ట్20ప్రభాతవార్త: చేజర్ల పంచాయతీ బస్టాండ్‌ఆవరణలో ఉన్న స్వామి వివేకానంద పార్క్ మందుబాబులకు అడ్డాగా మారింది. చీకటిపడితే చాలు మందుబాబులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రతినిత్యం అదేపనిగా మద్యం సేవిస్తూ అక్కడే మందు బాటిల్స్‌ను పడేస్తున్నారు. ప్రజా ప్రతినిధులు కానీ, అధికారులు కానీ పట్టించుకున్న దాఖలాలు లేవని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వివేకానంద పార్క్ చెత్తా చెదారంతో నిండి అధ్వాన్నంగా ఉండడంతో గ్రామస్తులు మండిపడుతున్నారు. పార్క్‌ను పరిశుభ్రంగా ఉంచుకుంటే గ్రామస్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని స్థానిక పెద్దలు తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి పారిశుధ్యంపై చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# అశేష జనసందోహం మధ్య మలిరెడ్డి ప్రమాణ స్వీకారోత్సవం



**వింజమూరు, ఆగస్ట్20ప్రభాతవార్త:** వింజమూరు సొసైటీ చైర్మెన్‌గా మలిరెడ్డి విజయకుమార్‌రెడ్డి అశేష జనసందోహం మధ్య ఆదివారం చైర్మెన్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. మలిరెడ్డి ప్రమాణస్వీకారోత్సవానికి ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మేకపాటి రాజగోపాల్‌రెడ్డి , జిల్లా పరిషత్ చైర్మెన్ ఆనం అరుణమ్మ, కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్‌రెడ్డిలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. స్థానిక పాతబస్టాండ్ సెంటర్ నుండి సొసైటీ కార్యాలయం వరకు భారీ జనసందోహంతో ర్యాలీ గా వెళ్ళారు. పూలవర్షంతో , బాణా సంచా పేలుళ్ళ మధ్య ఈర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మేకపాటి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ మేకపాటి కుటుంబానికి విధేయులుగా ఉన్న గణపం బాలకృష్ణారెడ్డి సూచనల మేరకు యువకుడు, ఉత్సాహవంతుడైన మాజీ వైసిపి కన్వీనర్ మలిరెడ్డి విజయ్‌కుమార్‌రెడ్డి పేరును ప్రభుత్వానికి ప్రతిపాదించారు. గతంలో పార్టీలో జరిగిన చిన్న చిన్న పొరపాట్లను సరిదిద్దుకుంటూ కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ నాయకులకు సముచిత స్థానం కల్పిస్తారన్నారు. 2024ఎన్నికల్లో వైసిపి ని అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. వింజమూరులో నీటి సమస్య ఉందని, సమస్యను పరిష్కరించేందుకు వింజమూరులో సమ్మర్‌స్టోరేజ్ ట్యాంక్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. జడ్పీ చైర్మెన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమంతో ప్రజలు మరోదపా జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకుంటామంటూ ప్రతిజ్ఞ చేస్తున్నా రన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రైతులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి జగనన్న అనేక సంస్కరణలు చేసి రైతులకు నిరంతరం సేవలందిస్తూ వారిని ఉన్నతస్థానంలో ఉంచాలన్నదే జగనన్న ఆశయమన్నారు. వంటేరు వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ మలిరెడ్డి విజయకుమార్‌రెడ్డి కి సొసైటీ ఇవ్వడంతో ఈప్రాంత రైతులు హర్షం వ్యక్తం చేశారు. వైసిపి అధికారంలోకి వచ్చిన వెంటనే సొసైటీ చైర్మెన్‌గా ఎంపికవుతారని భావించినా కొన్ని కారణాల వలన ఆలస్యమైనా అయినా నేడు పనిచేసిన నాయకుడికే పట్టం కట్టిందన్నారు. చైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టిన విజయకుమార్‌రెడ్డి రైతులకు తమవంతు సహాయ సహకారాలు అందించాలన్నారు. గణపం బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ మండలంలో వైసిపి కాడర్ చెక్కు చెదరలేదని, 2024ఎన్నికల్లో వైసిపికి మండలంలో అత్యధికా మెజారీ సాధించి తీరుతామన్నారు. తనవెంట నడిచిన మలిరెడ్డికి సొసైటీ చైర్మెన్ పదవి ఇవ్వడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి ఇనగనూరి మోహన్‌రెడ్డి, మాజీ ఎంపిపి గణపం కృష్ణకిరణ్‌రెడ్డి, సీనియర్ నాయకులు గువ్వల కృష్ణారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఆనంగి రమణయ్య, కన్వీనర్ రేవనూరు శ్రీనివాసులురెడ్డి, ఉదయగిరి మార్కెట్‌కమిటీ మాజీ చైర్మెన్ ఆలీ అహ్మద్, కో-ఆప్షన్ సభ్యులు తాజుద్దీన్ , డాక్టర్ మాశిలామణి, మాజీ కన్వీనర్ మద్దూరు లక్ష్మీప్రసాద్‌రెడ్డి, మద్దూరు గోపాల్‌రెడ్డి, బయపురెడ్డి రాంకోటారెడ్డి, గణపం రమేష్‌రెడ్డి ఆనంగి కృష్ణయ్య, ఆనంగి శ్రీనివాసులు, సంక్రాంతి రమణయ్య, శ్రీనివాసులు బయపురెడ్డి విజయకృష్ణారెడ్డి, నీలం సంజీవ్‌రెడ్డి, గున్నం ప్రసాద్‌రెడ్డి, పల్లాల ప్రసాద్‌రెడ్డి, సోషల్‌మీడియా కన్వీనర్ అంకినపల్లి నర్సింహారెడ్డి, శివారెడ్డి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# లెక్కలవారిపాళెంలో వైద్యశిబిరం

వింజమూరు, ఆగస్ట్20ప్రభాతవార్త: వింజమూరు పంచాయతీ పరిధిలోని లెక్కలవారి పాళెంలో ఆదివారం కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి ఆప్రాంత వాసులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. వారిని అనుభవజ్ఞులైన వైద్యులు డాక్టర్ సందాని, డాక్టర్ సంధ్య, డాక్టర్ మనోజ్ కుమార్, డాక్టర్ లాస్య , డాక్టర్ సంతోషి , డాక్టర్ గిరీష్‌కుమార్, డాక్టర్ రవికుమార్‌లు పరిక్షలు నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా ట్రస్ట్ ఎన్ఆర్ఐ గద్దె జయంత్, చంద్రశేఖర్‌లు మాట్లాడుతూ కాకర్ల ట్రస్ట్ చైర్మెన్ కాకర్ల సురేష్ ఉదయగిరి నియోజకవర్గంలో పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించాలనే ఉద్దేశంతో ఎన్‌టిఆర్ సంజీవిని ఆరోగ్యరథం ద్వారా ఉచిత వైద్యశిబిరాలు నిర్వహిస్తూ అను భవజ్ఞులైన వైద్యులచే రోగులకు సేవలందిస్తున్నా రన్నారు. రోగులకు ఉచితంగా మందులు అందజేయడం అభినందనీయమన్నారు. నియోజకవర్గంలో రెండుచోట్ల ఏర్పాటు చేసి 5రూపాయలకే రుచికరమైన భోజనం అందిస్తున్నా రన్నారు .ఈకార్యక్రమంలో కోనేటి మార్కొండేయులు, రాము, కముద్ర శ్రీనివాసులు, బండారు సత్యనారాయణ, భువనేశ్వర విజయ్, మాల్యాద్రి , గ్రామస్తులు పాల్గొన్నారు.



# బస్‌షెల్టర్ ప్రారంభం



వింజమూరు, ఆగస్ట్20ప్రభాతవార్త: వింజమూరులోని నడిమూరులో యల్లాల చిన వెంకటరెడ్డి-పుల్లమ్మల జ్ఞాపకార్థం వారి తనయులు యల్లాల శ్రీనివాసులురెడ్డి, రఘురామిరెడ్డి, వై.వి.రామిరెడ్డిలు సుమారు తమ సొంత నిధులు 10లక్షల రూపాయలను వెచ్చించి బస్ షెల్టర్‌ను నిర్మించారు. ముఖ్యఅతిథులు గణపం బాలకృష్ణారెడ్డి, మండలాధ్యక్షుడు ఇనగనూరి మోహన్‌రెడ్డి, సర పంచ్ నల్లగొండ్ల సృజన, సొసైటీ అధ్యక్షులు మలిరెడ్డి విజయకుమార్‌రెడ్డిలు హాజరై బస్‌షెల్టర్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈప్రాంతంలోని వాసులకు ఈ బస్‌షెల్టర్ ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందనా న్నరు. ఎండ, వాన వచ్చినా ప్రయాణీకులకు సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యులు గురజాల వెంకటరమణయ్య, కాంగ్రెస్‌పార్టీ జిల్లా కార్యదర్శి మద్దూరు రాజగోపాల్‌రెడ్డి, బిజెపి నాయకులు గున్నం ప్రసాద్‌రెడ్డి, మాజీ వైసిపి కన్వీనర్ మద్దూరు లక్ష్మీప్రసాద్‌రెడ్డి, మిడదాల రాజారాంరెడ్డి, గణపం మాలకొండారెడ్డి, బయపురెడ్డి శివారెడ్డి, వనిపెంట సుబ్బారెడ్డి, మద్దూరు గోపాల్‌రెడ్డి, పీరయ్య, జహీర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# 2024 గెలుపే లక్ష్యంగా పని చేయాలి

**వెంకటాచలం ఆగస్టు 20 ప్రభాతవార్త** 2024 ఎన్నికల్లో జన పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని సర్వేపల్లి నియోజకవర్గ జన సేన పార్టీ నాయకుడు బొబ్బేపల్లి సురేష్‌నాయడు పేర్కొన్నారు. సర్వేపల్లి జనసేన పార్టీ కార్యలయంలో ఆదివారం చిరంజీవి, యువత, పవన్ కళ్యాణ యువత అద్యక్షులు నియామకం నిర్వహించారు. రాష్ట్ర చిరంజీవి యువత ఏటూరు రవి, ఉపాధ్యక్షుడు కారంపూడి కృ ష్టారెడ్డి, జిల్లా పవన్ కళ్యాణ్ యువత అద్యక్షులు గుడి హరి రెడ్డి, గూడూరు చిరంజీవి యువత అధ్యక్షలు న యుమ్ ఆద్వర్యంలో నియూమకం నిర్వహించారు. సర్వేపల్లి నియాజకవర్గ చిరంజీవి యువత అద్యక్షడుగా షేక్ ఖాజా రహ్మాతుల్లా, ఉపాద్యక్షలుగా సంజు రాకేష్, పవన్ కళ్యాణ్ యువత అద్యక్షలుగా బొల అశోక్, ఉ పాద్యక్షలుగా సుమన్, నియామకం జరిగింది. రాబోయే రోజుల్లో సర్వేపల్లి నియోజకవర్గంలో జనసేనపార్టీ ప్రజలకు అండగా నిలిచి ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామన్నారు. ఐదు మండలల్లో జన సేన పార్టీ ప్రజలకు దగ్గరగా ఉంటూ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రములో రహీం శ్రీహరి, సుదాకర్, కోటి, సుంజూ, రాకేష్, రహమాన్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గోన్నారు.



## వృద్దులను ప్రతి ఒక్కరు గౌరవంగా, ప్రేమగా చూడాలి



కావలి, ఆగస్టు 20 ప్రభాతవార్త ప్రతి ఒక్కరు వృద్దులను గౌరవంగా, ప్రేమగా చూడాలని డిఆర్ విశ్వోదయ సేవా సమితి డైరెక్టర్ కూనం తాతిరెడ్డి తెలిపారు. విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో కావలి వెంగళరావునగర్‌లోని డిఆర్ విశ్వోదయ సేవా సమితి కార్యాలయంలో ఆదివారం 50 వేల రూపాయలు విలువ చేసే బియ్యం, వంటింటి సరుకులు, 60 రూపాయల నగదు 60 మంది నిరుపేద వృద్దులకు అందజేశారు. ఈ సందర్బంగా తాతిరెడ్డి మాట్లాడారు. డిఆర్ విద్యాదాత, దార్శనికుడు అని తెలిపారు. వేలాది మంది విద్యార్థుల జీవితాలలో వెలుగునింపిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. డిఆర్ పేరుమీద నిరుపేద వృద్దులను ఆదుకుంటున్న వారి కుమారులు వినయ్‌కుమార్‌రెడ్డి, విద్యాధర్‌కుమార్‌రెడ్డిలకు అభినందనలు తెలిపారు. విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి, రామ్‌సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహర్‌రెడ్డి, సభ్యులు నల్లూరు రామకృష్ణ, సతీష్‌సింగ్, రంగనాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఐను సన్మానించిన ఏఎంసీ చైర్మన్



**కోవూరు , ఆగస్టు20 ప్రభాతవార్త :** కోవూరులో గతంలో ఎస్సైగా పనిచేసి ప్రస్తుతం పదోన్నతిపై తిరుపతికి బదిలీ అయిన కృష్ణారెడ్డిని కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించి సన్మానం చేశారు. గతంలో కృష్ణారెడ్డి కోవూరు ఎస్సైగా పనిచేసి మంచి పేరు తెచ్చుకున్నారని, ఇదే పేరును తిరుపతిలో కూడా తెచ్చుకోవాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.

## చేజర్ల పిహెచ్‌సిలో దోమల నివారణపై ర్యాలీ

**చేజర్ల, ఆగస్ట్20ప్రభాతవార్త:** చేజర్ల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ప్రపంచ దోమల నివారణా దినోత్సవం సందర్భంగా దివారం వైద్య సిబ్బంది అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా పిహెచ్‌సి వైద్యాధికారిణి హర్షిత సూచనల మేరకు దోమల నివారణపై ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ దోమలు కుట్టడం వలన మలేరియా , డెంగ్యూ వంటి వ్యాధులు వచ్చే ప్రమాదముందన్నారు. దోమలు కుట్టకుండా ప్రజలు జాగ్రత్తగాఉండాలన్నారు. దోమలు కుట్టకుండా ఉండేందుకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడేను పాటించాలన్నారు. దోమలు లార్వా దశలో ఉన్నప్పుడే దోమలను నివా రించాలన్నారు. గృహాల్లో నీటి నిల్వలున్న తొట్టెలు, సంపుల్లో ఉన్న నీటిని పూర్తిగా తీసివేసి ఆరబెట్టాలన్నారు. దోమలు 3700రకాలున్నాయని 100రకాలు ప్రమాదకరమని వాటితో జాగ్రత్తగా ఉండా లన్నారు. పిహెచ్‌ఎన్ ఎ.వి.రమణమ్మ, ఫార్మాసిస్ట్ హెప్సిబా , హెల్త్ అసిస్టెంట్ చిన్నయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## వివాహా వేడుకలలో బొల్లినేని రామారావు



సీతారామపురం ఆగష్టు 20 ప్రభాతవార్త సీతారామపురం మండలంలోని పబ్బులేటిపల్లి పంచాయితీ సర్పంచ్ ఎం.ఆదెయ్య కుమారుడు కళ్యాణ్ వివాహావేడుకలకు ఉదయగిరి మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి బొల్లినేని రామారావు హాజరైయ్యారు. నూతన వదువువరులను కళ్యాణ్, రాధాలను ఆశీర్వదించారు. అనంతరం వివాహా వేడుకలకు హాజరైన మండల టిడిపి నాయకులు, కార్యకర్తలతో సమావేశం అయ్యారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ కప్పా ప్రభాకర్‌రాజు, మండల సీనియర్‌నాయకులు గాజుపల్లి చంద్రారెడ్డి, వెంగళశెట్టి వెంకటేశ్వర్లు, టిఎన్ఎస్ఎఫ్ మండల అద్యక్షులు ఆలూరు శ్రీనివాసులు, కలివెల బాలస్వామి, తదితరులు పాల్గోన్నారు.